జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్గొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శుక్రవారం 21 ఆగస్టు 2026 పేజీలు:16







## పాలిటెక్నిక్ విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడొద్దు

- జీవో నం.97ను రద్దు చేయాలి

- డిప్లొమా కోర్సులను ఐటీఐఏటీసీలతో అనుసంధానం చేసే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాలల బంద్ విజయవంతం

02



# భారత్ లో సాంకేతిక విప్లవానికి పునాదివేసిన ఘనత రాజీవ్ దే...!

## ఆయన ధార్మనీకత స్ఫూర్తిదాయకం

– ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా



**మిర్యాలగూడ, ఆగస్టు 20,(ప్రజాజ్యోతి):**

భారత్ లో సాంకేతిక విప్లవానికి పునాదులు వేసిన ఘనత భారత రత్న, స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దే అని, ఆయన దార్శనికత స్ఫూర్తిదాయకమన్నారు ప్రభుత్వ చీఫ్ విఫ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్. రాజీవ్ 82వ, జయంతి సందర్భంగా శుక్రవారంమిర్యాలగూడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిసిసి అధ్యక్షుడు పున్న కైలాస నేత, సర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ కస్బ శ్రీనివాస్ రావులతో కలిసి హాజరయ్యారు. మొదట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (రాజీవ్ భవన్)నందు రాజీవ్ గాంధీ చిత్రపటానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగానివాళులు అర్పించారు.అనంతరం పట్టణంలోని రాజీవ్ చౌక్ లోని రాజీవ్ విగ్రహానికిపూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. అటు పై హౌసింగ్ బోర్డు లోని ఎస్ పి కన్వెన్షన్ హాలు నందు ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలనుఅట్టహాసంగా నిర్వహించారు. కేక్ కట్ చేశారు.



వివరాలు 2లో

# ముక్త్యాల లిఫ్ట్‌తో రైతాంగానికి శాశ్వత సాగునీటి భరోసా - ఉత్తమ్



- ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పనులు వేగవంతం చేయాలి

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి - రూ.1,648.24 కోట్లతో ప్రాజెక్టు నిర్మాణం..

53 వేల ఎకరాలకు సాగునీరు- మేళ్లచెరువు నుండి చింతిర్యాల డబుల్ రోడ్డు శంకుస్థాపన - పలు భవనాలు ప్రారంభోత్సవం

**చింతలపాలెం, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి) :**

హుజూర్‌నగర్ నియోజకవర్గ రైతాంగ చరిత్రలో మహాత్మా గాంధీ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం చిరస్థాయిగా నిలిచిపోతుందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రైతులకు నిరంతరంగా సాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని తెలిపారు.చింతలపాలెం మండలం పాత వెల్లటూరు వద్ద కొనసాగుతున్న ముక్త్యాల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను గురువారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

వివరాలు 2లో

# పాలిటెక్నిక్ విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడొద్దు

మొదటిపేజీ తరువాయి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 20(ప్రజాజ్యోతి):**

పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులను ఐటీఐఏటీసీలతో అనుసంధానం చేసే నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని, జీవో నం.97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన పాలిటెక్నిక్ కళాశాలల బంద్ విజయవంతమైంది.ఈ సందర్భంగా సూర్యాపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎదుట విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ నాయకులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ (వై ఐ ఎస్ యు) పేరుతో తీసుకొస్తున్న విధానాల్లో భాగంగా పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులను ఐటీఐఏటీసీలతో అనుసంధానం చేయడం విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే నిర్ణయమని విమర్శించారు.పాలిటెక్నిక్ విద్య ప్రత్యేకమైన సాంకేతిక విద్యా వ్యవస్థ అని, దాని ప్రమాణాలను మరింత పెంచాల్సిన ప్రభుత్వం అందుకు భిన్నంగా ఇతర శిక్షణా కోర్సులతో అనుసంధానం చేయడం సరికాదన్నారు.'ఎంప్లాయ్‌మెంట్ అండ్ ట్రైనింగ్' పేరుతో సాంకేతిక విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకువచ్చి ఎస్‌బీటీఈటీ వ్యవస్థను బలహీనపరిచే ప్రయత్నాలను ప్రభుత్వం నిలిపివేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం (ఎన్ ఈ పి) ద్వారా విద్యను కేవలం నైపుణ్య శిక్షణకే పరిమితం చేసే విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయరాదన్నారు.పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉన్నత విద్య,ఇంజనీరింగ్ విద్యతో పాటు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.జీవో నం.97ను వెంటనే రద్దు చేయడంతో పాటు పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులను మరింత బలోపేతం చేయాలని, కళాశాలల్లో మౌలిక వసతులు, ప్రయోగశాలలు, అధ్యాపకుల ఖాళీలను భర్తీ చేసి విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.పాలిటెక్నిక్ కోర్సులను ఇంజనీరింగ్ విద్యకు అనుసంధానం చేస్తూ మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాల్సిన ప్రభుత్వం స్కిల్



యూనివర్సిటీ పేరుతో డిప్లొమా విద్యను డీగ్రేడ్ చేసే విధానాలను తీసుకురావడం సరికాదని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ పేర్కొంది. విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభుత్వం నిర్ణయాలు తీసుకునే ముందు పాలిటెక్నిక్ విద్యార్థులు,విద్యా నిపుణులతో సమగ్రంగా చర్చించాలని డిమాండ్ చేసింది.విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే పాలిటెక్నిక్ విద్యార్థులను పెద్ద ఎత్తున సమీకరించి మరింత బలమైన ఉద్యమాలు చేపడతామని ఎస్ఎఫ్ఐ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఆకారపు సాయి, నవీన్, మహేష్, గోపీకృష్ణ, రిషిత, ఇరుగు ఇందు, స్నేహ, అమృత వర్షిణి, నవీన, శ్రీవాణి, హాసిని, గాయత్రి, లహరి తదితరులు పాల్గొన్నారు.



## భారత్ లో సాంకేతిక విప్లవానికి పునాదివేసిన ఘనత రాజీవ్ దే...!

## ఆయన ధార్మనీకత స్ఫూర్తిదాయకం

మొదటిపేజీ తరువాయి

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ**

భారతదేశాన్ని ఆధునిక, సాంకేతికతతో కూడిన దేశంగా తీర్చిదిద్దడంలో రాజీవ్ గాంధీ కీలకమైన పాత్ర పోషించారన్నారు.యువతకు ప్రాధాన్యత, విద్య, సాంకేతిక రంగాల అభివృద్ధి, కంప్యూటర్ మరియుటెలికమ్యూనికేషన్ రంగాల్లో ఆయన తీసుకొచ్చినసంస్కరణలు నేటి ఆధునిక భారతదేశానికి బలమైన పునాదులు వేశాయి అన్నారు.దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని నమ్మిన రాజీవ్ గాంధీ ఆలోచనలు నేటి తరానికి కూడా ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. గ్రామీణ స్థాయి నుంచి దేశ అభివృద్ధి వరకు ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలనే ఆయన ఆలోచనలనుముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తపై ఉంది తెలిపారు.రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన దేశానికి అందించిన సేవలను స్మరించుకోవడంతో పాటు,సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు,యువతకు మెరుగైన భవిష్యత్తు, సాంకేతిక అభివృద్ధి, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ పిలుపు నిచ్చారు.పార్టీసంస్థాగత బలోపేతానికి ప్రతి కార్యకర్త, కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ప్రజలకు, పార్టీకి మధ్య వారధిగా పనిచేస్తున్న కార్యకర్తల సేవలను గుర్తించి, వారికి తగిన ప్రోత్సాహంఅందిస్తామన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఇదే ఐక్యత, సమన్వయంతో పార్టీని మరింత బలోపేతం చేద్దాం అని ఎమ్మెల్యే తోపాటు వక్తలు కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ,వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు స్కైలాబ్ నాయక్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిట్టపల్లి వెంకటేష్,మండల పార్టీ అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముక్త్యాల లిఫ్ట్‌తో రైతాంగానికి శాశ్వత సాగునీటి భరోసా - ఉత్తమ్

మొదటిపేజీ తరువాయి

అనంతరం అధికారులతో పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముక్త్యాల లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పూర్తయితే హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని వేలాది మంది రైతులకు సాగునీటి భరోసా కలుగుతుందని అన్నారు. మూడు మండలాల్లోని ఆయకట్టు భూములు సస్యశ్యామలం అవుతాయని పేర్కొన్నారు. ప్రాజెక్టు పనులు నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా అధికారులు, గుత్తేదారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రైతులకు త్వరితగతిన సాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. రూ.1,648.24 కోట్లతో చేపట్టిన ఈ ఎత్తిపోతల పథకం ద్వారా 53 వేల ఎకరాలకు సాగునీరు అందనుందని మంత్రి తెలిపారు. మూడు మండలాల్లోని 23 గ్రామాలకు చెందిన 19,295 రైతు కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుందని వివరించారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములు కోల్పోయిన రైతులకు సూర్యాపేట జిల్లా కలెక్టర్ ద్వారా రూ.60.74 కోట్ల పరిహారం చెల్లించినట్లు మంత్రి వివరించారు. ముక్త్యాల లిఫ్ట్ ఇరిగేషన్ పథకం అందుబాటులోకి వస్తే హుజూర్‌నగర్ నియోజకవర్గ రైతాంగానికి శాశ్వత సాగునీటి భరోసా ఏర్పడుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అనంతరం మండలంలోని అడ్లూరు ఆర్ అండ్ ఆర్ సెంటర్ లో రూ 23 కోట్లతో మేళ్లచెరువు నుండి చింతిర్యాల వరకు డబల్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అలాగే రేబల్లె లో 20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనానికి, 10 లక్షలతో నిర్మించిన మహిళా శక్తి భవనానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కే నరసింహ, ఆర్ అండ్ బి ఈఈ సీతారామయ్య, డిఆర్ డి ఓ పి డి సన్యాసయ్య, ఆర్డీవో శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరాల కొండారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, వేములూరి రంగాచారి, అడ్లూరు గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి, రేబల్లె గ్రామ సర్పంచ్ మాధవి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు







# విద్యార్థులకు ఆధునిక సాంకేతిక విద్యకు డిజిటల్ స్క్రీన్ బోర్డు

నకిరేకల్ ఆగస్టు 20 ప్రజా జ్యోతి

నకిరేకల్: ఉద్దీపన ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్దీపన పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ స్క్రీన్ బోర్డును ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. రామన్నపేట లయన్స్ క్లబ్ వారు విద్యార్థుల విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఈ డిజిటల్ స్క్రీన్ బోర్డును పాఠశాలకు డొనేట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ.. ప్రస్తుత ఆధునిక కాలంలో విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందించడం ఎంతో అవసరమన్నారు. డిజిటల్ స్క్రీన్ బోర్డుల ద్వారా పాఠ్యాంశాలను మరింత సులభంగా, ఆసక్తికరంగా అర్థం చేసుకునే అవకాశం విద్యార్థులకు కలుగుతుందని తెలిపారు. సాంకేతికతను విద్యలో భాగస్వామ్యం చేయడం ద్వారా విద్యార్థుల్లో అవగాహన, నైపుణ్యాలు మరింత పెంపొందుతాయని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉద్దీపన ఎడ్యుకేషన్ ఫౌండేషన్ చేస్తున్న కృషిని ఎమ్మెల్యే అభినందించారు.



అలాగే విద్యారంగ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తూ పాఠశాలకు డిజిటల్ స్క్రీన్ బోర్డును అందించిన రామన్నపేట లయన్స్ క్లబ్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింతగా కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు.

# పేద బీటెక్ విద్యార్థికి లయన్స్ క్లబ్ రూ.50 వేల ఆర్థిక సహాయం

నకిరేకల్ ఆగస్టు 20(ప్రజా జ్యోతి)

నకిరేకల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ నకిరేకల్ సెంటీనియల్ క్లబ్ ఆధ్వర్యంలో బీటెక్ చదువుతున్న పేద విద్యార్థి జిట్టబోయిన తరుణ్‌కు రూ.50 వేల ఆర్థిక సహాయం అందించారు. కందాల జ్యూవెలరీ షాపు వద్ద జరిగిన కార్యక్రమంలో సోలిపురం కార్తిక్ రెడ్డి ఈ సహాయాన్ని అందజేశారు. కార్యక్రమ చైర్మన్ కందాల ప్రేమ్‌నాథ్ రెడ్డి, క్లబ్ అధ్యక్షుడు సూది రెడ్డి బాబు రెడ్డి, చార్టర్ ప్రెసిడెంట్ లయన్ యానల రజనీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. క్లబ్ సభ్యులు లయన్ రావిరాల అశోక్, శేఖర్ శెట్టి, వంటిపాక సోమేష్, అదిరాల ప్రవీణ్, సీహెచ్. నగేష్, ఏ. విజయ్ కుమార్ రెడ్డి, బి. సైదులు, కోడిదల శ్రీనివాస్, పవార్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.




# రాజీవ్ గాంధీ ఆశయాలతో యువత ముందుకు సాగాలి





నకిరేకల్, ఆగస్టు 20: ప్రజా జ్యోతి

భారతరత్న, భారత మాజీ ప్రధానమంత్రి, దివంగత నేత రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని నకిరేకల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన యువతకు ఓటు హక్కు కల్పించడం ద్వారా రాజకీయాల్లో యువత భాగస్వామ్యాన్ని పెంచిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని అన్నారు. దేశాన్ని ఆధునిక సాంకేతికత వైపు నడిపించి, ఐటీ విప్లవానికి పునాదులు వేసిన దూరదృష్టి కలిగిన నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. అన్ని రంగాల్లో అభివృద్ధి కోసం ఆయన చేపట్టిన సంస్కరణలు నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశాన్ని అప్పుల భారంలోకి నెడుతోందని, పేపర్ లీకేజీలు, నిరుద్యోగం, మత విద్వేషాలు పెరుగుతున్నాయని ఎమ్మెల్యే విమర్శించారు. యువత, పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడుతున్న నాయకుడు రాహుల్ గాంధీ అని, ఆయన ప్రధానమంత్రి అయితే ప్రజా సంక్షేమం, దేశ అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని ఆకాంక్షించారు. రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకుల ఓటరు నమోదును ఈ సందర్భంగా ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

నకిరేకల్ ఆగస్టు 20 ప్రజా జ్యోతి

నకిరేకల్ పట్టణంలో భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 82వ జయంతి సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో ఆయన చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ద్వైద రవీందర్ పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బి ఆర్ ఎస్ నాయకుడు బెల్లిసందీప్ జన్మదిన వేడుకలు

నార్కట్ పల్లి, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):



నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకుడు బెల్లి సందీప్ యాదవ్ జన్మదిన సందర్భంగా నల్లగొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి , మాజీ ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల రవిచంద్ర, ఎస్కే జానీ, పెరుమాళ్ళ రవి, చాపల నరేష్, జెట్టి వెంకన్న, శివకుమార్, ప్రవీణ్ పాల్గొన్నారు.

# స్నేహబంధంతో మల్లయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

తుంగతుర్తి, ఆగస్టు 20,(ప్రజా జ్యోతి):

తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన పొన్నం మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కుటుంబానికి అండగా నిలిచేందుకు మల్లయ్య పెద్ద కుమారుడి 10వ తరగతి స్నేహితులు ముందుకు వచ్చారు. తమ స్నేహబంధాన్ని చాటుకుంటూ మిత్రులంతా కలిసి రూ.13,000 ఆర్థిక సహాయాన్ని మల్లయ్య కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. ఆపద సమయంలో కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితుల ఔదార్యాన్ని గ్రామస్థులు అభినందించారు.



## నిరుపేద కుటుంబానికి బియ్యం, కూరగాయలు అందజేత:-

- ఆసరా స్వచ్ఛశీద సేవ సంస్థ వ్యవస్థాపక చైర్మన్ మేడి హరికృష్ణ

**నార్కట్ పల్లి, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):**

పట్టణ కేంద్రానికి చెందిన కొత్తూరు నరసమ్మ ఇటీవల అకాల మరణం చెందడంతో గురువారం ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం సంస్థ తరపున బియ్యం మరియు కూరగాయలు, అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆపత్కాలంలో ఉన్న ప్రజలకు తోడుగా ఉండటం ఆసరా సంస్థ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మంద మనోజ్ కుమార్, వెంకన్న, యాదయ్య, చింటూ,తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి దళిత మోర్చా కార్యవర్గ సభ్యుడిగా చిరుమర్తి రవి

**నార్కట్ పల్లి, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):**



నల్లగొండజిల్లా బిజెపి దళిత మోర్చా కార్యవర్గ సభ్యుడిగా నార్కట్ పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన చిరుమర్తి రవి నియమితులైనారు. ఈ సందర్భంగా పార్టీ అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చిరుమర్తి రవి తెలిపారు. జిల్లాలోని దళితుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## ముప్పారంలో ఘనంగా బోనాలు... భారీగా తరలివచ్చిన భక్తజనం.!

**నిడమనూరు,ఆగస్టు20(ప్రజా జ్యోతి) :**

మండలంలోని ముప్పారం గ్రామంలో గురువారం శ్రావణమాస బోనాల వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో సర్పంచ్ ఆలంపల్లి రోజా కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా సర్పంచ్ ఆలంపల్లి రోజా కృష్ణ ఆధ్వర్యంలో గ్రామదేవతలు ఈదమ్మ, ముత్యాలమ్మ,బొడ్రాయి వద్ద నైవేద్యం పెట్టి పూజా కార్యక్రమాలు నిర్వహించి బోనాలను సమర్పించారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ ,వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు, రాపర్తి యాదగిరి,యువతీయువకులు , వివిధ కుల సంఘ నాయకులు గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.



# కంప్యూటర్ యుగానికి నాంది...

## - సెల్ ఫోన్ వ్యవస్థకు పునాది వేసిన గొప్ప మేధావి రాజీవ్ గాంధీ




**తుంగతుర్తి, ఆగస్టు 20,(ప్రజా జ్యోతి):**

అతిపిన్న వయసులోనే భారతదేశ ప్రధాన మంత్రి పదవిని అధిష్టించి, కంప్యూటర్ యుగానికి నాంది పలకడంతో పాటు సెల్ ఫోన్ వ్యవస్థకు పునాది వేసి న రాజీవ్ గాంధీ దేశ యువత గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల కమిటీ అధ్యక్షుడు రేగటి రవి గౌడ్ అన్నారు.మాజీ ప్రధానమంత్రి, రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమాన్ని గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగటి రవి గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకులతో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రవి గౌడ్ మాట్లాడుతూ...దేశంలో యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించడం ద్వారా రాజీవ్ గాంధీ యువతను ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములను చేశారని తెలిపారు. కంప్యూటర్, టెలి కమ్యూనికేషన్, సాంకేతిక రంగాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ భారతదేశాన్ని ఆధునిక సాంకేతిక యుగం వైపు నడిపించారని కొనియాడారు. డిజిటల్, టెలికాం విప్లవానికి పునాది వేసి భవిష్యత్ భారతదేశానికి సాంకేతిక అభివృద్ధి దిశను చూపించారని అన్నారు.అలాగే విద్య, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి ప్రోత్సాహం అందించడంతో పాటు ఆధునిక భారత నిర్మాణంలో యువత పాత్రను బలోపేతం చేశారని పేర్కొన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసి గ్రామీణ ప్రజలకు స్థానిక పాలనలో మరింత భాగస్వామ్యం కల్పించే ఆలోచనకు బలమైన పునాది వేశారని తెలిపారు.రాజీవ్ గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ఆధునిక భారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రేగటి రవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, గ్రంథాలయ చైర్మన్ గంగరాజు యాదవ్,నాయకులు, పోలేపాక రామచంద్రు, రుద్ర రామచంద్రు, దాసరి శ్రీను, చింతకుంట్ల బాబు, పెద్ద బోయిన అజయ్, నల్లు రామచంద్రారెడ్డి,మిట్ట గడుపుల అనుక్, కొండరాజు, తప్పట్ల శంకర్, దీప్లా నాయక్, వివిధ గ్రామాల గ్రామ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు,యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, ఇతర అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నం భోజనం కార్మికులకు పదివేల రూపాయలు ఇవ్వాలి

## - సిఐటియుజిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయన్న

**నార్కట్ పల్లి, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):**



గురువారం సిఐటియు ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజన కార్మికులు సమస్యలు పరిష్కరించాలని మండల విద్యాధికారి కుక్కుట్ల నరసింహ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో హామీ ప్రకారం మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల రూపాయలు వేతనం ఇస్తామని చెప్పి దాదాపు రెండున్నర సంవత్సరాలు కావస్తున్న నేటికీ అమలు చేయలేదని ఈ బడ్జెట్ సమావేశాల్లో బడ్జెట్ కేటాయించి అమలు చేయాలని గృహలక్ష్మి పథకం పేరుతో గ్యాస్ సిలిండర్ అన్ని పాఠశాలలకు ఉచితంగా సప్లై చేయాలని అన్నారు. అట్లాగే గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోడిగుడ్లు గౌరవ వేతనం విద్యార్థులకు చెందిన మెనూ బిల్లు పెండింగ్ లో ఉన్నవి అవి కూడా విడుదల చేయాలని అన్నారు నెలల తరబడి బిల్లులు పెండింగ్లో ఉండటం వలన అప్పులు తెచ్చి ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెడుతున్నామని వడ్డీలు కట్టలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు బిల్లు రాకపోయినా పిల్లలకు వండి పెట్టాలని ఒత్తిడి చేస్తున్నారు. నెలనెలకు సక్రమంగా బిల్లులు చెల్లించకపోవడం ఒకపక్క ధరలు ఆకాశాన్ని అంబారానంటే పరిస్థితుల్లో ఉన్నవి. వారానికి మూడు సార్లు కోడుగుడ్డు పెట్టాలని, రాగి జావా పొయ్యాలని ఒత్తిళ్లు చేయడం జరుగుతుంది. కాబట్టి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వేతనం 10,000 రూపాయలు అమలు చేయాలి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించి,గుర్తింపు కార్డులు ఇచ్చి,కాటన్ యూనిఫామ్ దుస్తులు ఇవ్వాలి, ప్రతి స్కూల్ కి అవసరమైన గ్యాస్ సిలిండర్లో ఉచితంగా సరఫరా ప్రభుత్వమే చేయాలి ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు రుణాలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని పెండింగ్లో ఉన్న మెనూ బిల్లులు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ బొబ్బిలి అరుణ జ్యోతి,కొప్పు అండాలు, పార్వతమ్మ, బాజా పద్మ,నాగలక్ష్మి, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగేలా నాణ్యమైన విద్య అందించాలి

## - ఉపాధ్యాయులపై కీలక బాధ్యత ఉంది: గురుకుల పాఠశాలల కార్యదర్శి ఉషారాణి

**తుంగతుర్తి, ఆగస్టు 20,(ప్రజా జ్యోతి):**

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగేలా నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలంగాణ గురుకుల పాఠశాలల కార్యదర్శి ఉషారాణి అన్నారు. గురువారం తుంగతుర్తిలోని తెలంగాణ గురుకుల పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులకు స్వయంగా పాఠ్యాంశాలను బోధించారు. విద్యతో పాటు సమాజాన్ని ఎలా అర్థం చేసుకోవాలి, జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు ఏ విధంగా ముందుకు సాగాలి, మంచిచెడులను ఎలా గుర్తించాలి తదితర అంశాలపై విద్యార్థులతో చర్చించారు. విద్యార్థుల సందేహాలను అడిగి తెలుసుకుని, క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి, నాణ్యత, పరిశుభ్రతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గురుకుల పాఠశాల సిబ్బందితో సమావేశమై పాఠశాలలో విద్యాబోధన, విద్యార్థుల వసతులు, ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని ఉషారాణి తెలిపారు. అదనపు గదుల నిర్మాణం, మరుగుదొడ్లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయించేలా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఆమె వెంట డిప్యూటీ కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ సతీష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థుల్లో సృజనాత్మకతకు హరిత ఫౌండేషన్ కృషి అభినందనీయం

## - ఎంపీడీవో సుమంత్‌రెడ్డి

**హుజూర్ నగర్ ఆగస్ట్ 20 (ప్రజా జ్యోతి)**

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిలో సృజనాత్మకతతో పాటు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు హరిత ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని ఎంపీడీవో సుమంత్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు హరిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఫణి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో వివిధ అంశాలపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో సుమంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి, వారిని సృజనాత్మకంగా ఆలోచించేలా ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ దిశగా హరిత ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. మండల విద్యాధికారి సైదానాయక్ మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో పోటీ తత్వంతో పాటు సానుకూల దృక్పథం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సామాజిక బాధ్యత పెంపొందుతాయని



అన్నారు. హరిత ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు, మెమెంటోలు అందజేశారు. ప్రథమ బహుమతిగా హుజూర్‌నగర్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థికి రూ. 5,000, ద్వితీయ బహుమతిగా ఎన్‌ఎస్‌పీ క్యాంప్ ఉన్నత పాఠశాల విద్యార్థికి రూ. 3,000, తృతీయ బహుమతిగా లింగగిరి ఉన్నత పాఠశాల విద్యార్థికి రూ. 2,000 నగదు బహుమతులు అందించారు. కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాడి నర్సిరెడ్డి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాతరాజు శ్రీనివాస్, హుజూర్‌నగర్ మండల హరిత ఫౌండేషన్ కోఆర్డినేటర్ వడ్లానపు రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్ రూప రెడ్డి హత్యను ఖండించిన

## - రాష్ట్ర అధ్యక్షులు డా,సూర్యనారాయణ రెడ్డి

## - ఉపాధ్యాయుల కు రక్షణగా ప్రత్యేక చట్టం తేవాలని డిమాండ్

**భువనగిరి ఆగస్ట్ 20(ప్రజాజ్యోతి)**




నల్లగొండ లో,జరిగిన ప్రిన్సిపాల్ రూప రెడ్డి,హత్య ను ఖండించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన భువనగిరి పట్టణ జీనియస్ పాఠశాల కరెస్పాండెంట్ డా,బొజ్జ సూర్యనారాయణ రెడ్డి ఈ సందర్భంగా మీడియా సమావేశం లో మాట్లాడుతూ, విద్య బుద్దులు నేర్పించిన ఒక ప్రిన్సిపాల్ ని అతి కిరాతకం గా హత్య చేసిన 10,వ తరగతి విద్యార్థులను సమాజం నుండి బహిష్కరణ చేసి వారిని జీవితాంతం జైల్లో వేయాలని లేదా డిమాండ్ చేసారు. సభ్య సమాజం తల దించుకునేలా జల్సాలకు అలవాటు పడి హత్య చేయడం చాలా దారుణమైన విషయమని ఇది ఒక చీకటి రోజుగా మిగిలిపోతుందని అన్నారు. అదే విధంగా తల్లి దండ్రులు దీనికి బాధ్యత వహించాలని తమ పిల్లలు ఎక్కడికి వెళుతున్నారు. వారికి ఉన్న అలవాట్లు ఏంటివని వాటిపై దృష్టి పెట్టాలని హితవు పలికారు..రోజు రోజుకు పాఠశాల ల ఉపాధ్యాయులపై దాడులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండ ప్రభుత్వం ఉపాధ్యాయుల రక్షణ కొరకు ప్రత్యేక చట్టాన్ని తీసుకొని రావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు..

# ముక్తకంఠంతో హత్యను ఖండించిన ట్రస్మా

## - దోషులను కఠినంగా శిక్షించాలి

## - టీచర్ ల రక్షణ కొరకు ప్రత్యేక చట్టం తీసుకొని రావాలి

## - ట్రస్మా జిల్లా అధ్యక్షులు

**భువనగిరి,ఆగస్ట్ 20 (ప్రజాజ్యోతి)**

భువనగిరి పట్టణంలోని,మదర్ తెరిసా పాఠశాల లో హత్య కు గురి అయిన,రూపా రెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేస్తూ నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు పాలకూర వెంకటేశం గౌడ్ మాట్లాడుతూ, నేటి సమాజంలో విద్యా బుద్ధులు,నేర్పించి తల్లి దండ్రుల తర్వాత తల్లిలాగా జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవడానికి తప్పు ప్రవర్తన ఉన్నవారిని మందలిం చినందుకు,ఆమెను అతి కిరాతకంగా చంపినం దుకు సభ్య సమాజం తలదిం చుకోవాల్సిన అవసరం ఉందని ఘాటుగా విమర్శించారు. అసలు సమాజంలో ఉపాధ్యా యులకు,రక్షణ లేకుంటే , దేశ భవిష్యత్తు తీర్చిదిద్దే వాళ్ళు ఎవరు అని ప్రశ్నించారు. అదే విధంగా టీచర్ లపై దాడులు చేస్తే కఠిన శిక్షలు అమలయ్యేలా ప్రత్యేక చట్టాన్ని తేవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గాదే సోమిరెడ్డి, జిల్లా కార్యదర్శి వంగూరు పాండు,తుంగతుర్తి రంగా రావు,దుర్గాప్రసాద్ చిన్న సురేష్,తోటకూర యాదయ్య, రఘు అఖిలప్రియ కరస్పాం డెంట్స్ పాల్గొన్నారు..






# పసునూరు తెలంగాణ మోడల్ స్కూల్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు




**నాగారం ఆగస్టు 20 ప్రజా జ్యోతి.**

మండల పరిధిలోని పసునూరు తెలంగాణ మోడల్ స్కూల్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ వేముల బాలరాజు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.విద్యార్థి జీవితంలో కళాశాల దశ కీలకంఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వేముల బాలరాజు మాట్లాడుతూ.



### విద్యార్థి జీవితంలో కళాశాల దశ కీలకం

ఎంతో కీలకమైనదని అన్నారు. నూతన విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి విద్య, క్రీడలు, సాంస్కృతిక, సృజనాత్మక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల, మంచి నడవడికతో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు.

### కొత్త అధ్యాయానికి నాంది

కళాశాలలో మొదటి రోజు మీ విద్యా ప్రయాణానికి కొత్త అధ్యాయం. ఇక్కడ మీరు పొందే జ్ఞానం, స్నేహాలు, అనుభవాలు మీ భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తాయి అని ప్రిన్సిపాల్ విద్యార్థులకు సూచించారు.

### ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

ఫ్రెషర్స్ డే సందర్భంగా సీనియర్ విద్యార్థులు నూతన విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలికారు. విద్యార్థులు నిర్వహించిన పాటలు, నృత్యాలు, ప్రసంగాలు, వివిధ సాంస్కృతిక, వినోదాత్మక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. నూతన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.

### ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

ఈ సందర్భంగా అధ్యాపకులు నూతన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. కళాశాలలో అందుబాటులో ఉన్న విద్యా వాతావరణాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని, వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఏపీసీ చైర్మన్ సంపత్ సూర్యకాంతం, వైస్ ప్రిన్సిపాల్ బల్గూరి చంద్రబాబు, అధ్యాపకులు విజయలక్ష్మి, లింగరాజు, రవి, సోమసుందర్, సాధన, కృష్ణ, రాధా, హసీనా, సుమారాణి, నాగరాజు, వీరన్న, అశోక్, పీడీ మహేష్, కళింగయ్య, నరేష్, మహేష్, వెంకన్న, రమేష్, వెంకటరమణ, తిరుమల, సాయి, సిబ్బంది, సీనియర్, జూనియర్ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వరుణుడి... కరుణ కోసం..!

### యాద్గర్ పల్లిలో మహా చండీయాగం

**మిర్యాలగూడ, ఆగస్టు 20,(ప్రజాజ్యోతి):**

మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి గ్రామంలో ఎస్ ఎన్ డి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం వరునుడి కరుణ కోసం మహా చండీయాగం నిర్వహించారు. మేళ్లచెరువు కు చెందిన యాజ్ఞీకులు కొంకపాక రాధాకృష్ణమూర్తి బృందం ఆధ్వర్యంలో ఈ ప్రాంతంలో సరైన వర్షాలు లేక ప్రజలు బాధపడుతున్నారని మహా చండీయాగాన్ని శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు.వారు మాట్లాడుతూ రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని,పాడిపంటలు మెండుగా ఉండాలని,పశు సంపదలు విరాజిల్లా లని ఈ యాగాన్ని నిర్వహించినామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

### - రాజీవ్ గాంధీకి నివాళులర్పిస్తున్న నాయకులు

**నార్కట్ పల్లి, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గాయం శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ 82 వ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు గాయం శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ... భారత దేశ మాజీ ప్రధాన మంత్రి, భారత దేశ యువ నాయకత్వానికి ప్రతీక అయిన రాజీవ్ గాంధీ 1944 ఆగష్టు 20 న జన్మించారు. 1984 లో 40 సంవత్సరాల వయస్సులో భారత ప్రధాన మంత్రిగా బాధ్యతలు స్వీకరించి, దేశంలో అత్యంత చిన్న వయస్సులో భారత దేశానికి ప్రధాన మంత్రి అయిన నాయకుడిగా చరిత్ర లో నిలిచారని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పై ప్రత్యేక దృష్టి పెట్టిన రాజీవ్ గాంధీ భారత దేశాన్ని 21 వ శతబ్దం లోకి తీసుకెళ్లాలనే దూర దృష్టి తో కంప్యూటరీకణకు, టెలికాం రంగానికి పునాది వేశారని తెలిపారు. అదే విదంగా యువతకు రాజకీయాల్లో అవకాశం కల్పిస్తూ ఓటు హాక్కు వయస్సు ను 21 నుండి 18



సంవత్సరాలకు తగ్గించారని కొనియాడారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి, వేముల నరసింహ, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య గౌడ్, పుల్లెంల అచ్చాలు, ఐత రాజు యాదయ్య, ప్రజ్ఞాపురం సత్తి, యానాల రాంరెడ్డి, గోసుల భద్రాచలం, సామకొండ లురెడ్డి, బాణాల భాస్కర్ రెడ్డి, వేముల సత్తయ్య, మంటి పెల్లి శ్రీనివాస్, మాదాసునరసింహ, దాసరి రాజు, పులిజాల రమేష్, జిల్లా చిన్న, పాల్గొన్నారు.

# దేవరకొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు



**దేవరకొండ, ఆగస్టు 20, ( ప్రజా జ్యోతి) :**

దేవరకొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలను స్థానిక ఎం ఎల్ ఏ క్యాంప్ ఆఫీస్ మార్కెట్ ఆఫీస్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. దేశ ప్రగతికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఈ కార్యక్రమానికి దేవరకొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి. రయీస్, దేవరకొండ మాజీ సర్పంచ్ పున్నా వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ బత్తుల అమర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతదేశాన్ని సాంకేతిక రంగంలో అగ్రగామిగా నిలిపేందుకు, యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించి రాజకీయ భాగస్వామ్యం పెంచేందుకు రాజీవ్ గాంధీ చేసిన సంస్కరణలు మరువలేనివని కొనియాడారు. ఆధునిక భారతదేశ నిర్మాణానికి ఆయన వేసిన పునాదులే నేటి డిజిటల్ విప్లవానికి కారణమని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త నిరంతరం శ్రమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఉమర్ ఖాసిం, సమీర్, బుషారాజు రాములు, మహమ్మద్ కైసర్, మహమ్మద్ ఇక్రమొద్దీన్, రఘు, గౌడ్, విజయ్, సన్ని, శివ, నేతల శ్రీను మరియు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ఎఫెక్ట్.. ప్రత్యామ్నాయ పంటలే మేలు

- రైతులు సంప్రదాయ పంటల నుంచి బయటపడాలి
- ఆయిల్ పామ్, కూరగాయల సాగుపై దృష్టి పెట్టాలి
- యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**చౌటుప్పల్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)**

వాతావరణంలో చోటుచేసుకుంటున్న ఎల్‌నినో మార్పులు, లోటు వర్షపాతం దృష్ట్యా రైతాంగం అప్రమత్తం కావాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. అధిక నీటి అవసరముండే సంప్రదాయ వరి సాగు జోలికి వెళ్లి నష్టపోకుండా, తక్కువ నీటితో అధిక లాభాలనిచ్చే ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలని సూచించారు. గురువారం చౌటుప్పల్ మండలం మశీదుగూడెం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు అవగాహన సదస్సులో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.గతేడాదితో పోల్చితే ఈ సీజన్‌లో వర్షపాతం గణనీయంగా తగ్గిందని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. మూసీ పరీవాహక ప్రాంతంలో ప్రభావం కొంత తక్కువగా ఉన్నప్పటికీ, భవిష్యత్‌లో తాగునీటి ఎద్దడి తలెత్తే ముప్పు పొంచి ఉందన్నారు. భూగర్భ జలాల లభ్యతను దృష్టిలో ఉంచుకుని ఆయిల్ పామ్, కూరగాయలు, పూల తోటలను లాభదాయక పంటలుగా ఎంచుకోవాలని స్పష్టం చేశారు.నేల స్వభావానికి తగినట్లుగా వ్యవసాయ అధికారుల సలహాలు పాటిస్తూ పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి పి. వెంకటరమణారెడ్డి సూచించారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారిణి హేమలత మాట్లాడుతూ ఆయిల్ పామ్, కూరగాయల సాగుకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులు కూసుకుంట్ల రాంరెడ్డి, యాస రామకృష్ణారెడ్డి తమ అనుభవాలను వివరిస్తూ ఆయిల్ పామ్‌తో నికర ఆదాయం





పొందవచ్చని తెలిపారు. పెద్దకొండూరులో బయోగ్యాస్ ప్లాంట్ వస్తున్నందున, దానికి అవసరమైన నేపియర్ గడ్డిని సాగు చేసి మంచి లాభాలు ఆర్జించవచ్చని రైతు జక్కిడి కొండల్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమం లో ఆర్డీవో శేఖర్ రెడ్డి, డీఎల్‌పీవో డి. ప్రతాప్ నాయక్, జెడ్పీ డిప్యూటీ సీఈవో శ్రీనివాస్, ఎంఏవో ఎం. నాగరాజు, ఉద్యాన అధికారి, సర్పంచ్ మర్రి వంశీధర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, ఏఈవోలు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**నాగారం ఆగస్టు 20 ప్రజా జ్యోతి.**

నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లాలో దివంగత దేశ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి వేడుక కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని కృషి చేసిన గొప్ప మహనీయుడు ఆయన అని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన వెంకట బిక్షం ఆత్మ కమిటీ నియోజకవర్గ చైర్మన్ పానుగంటి నరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యలమకంటి సోమయ్య ఎర్ర యాదగిరి ఉప సర్పంచ్ చీరిక నరేందర్ రెడ్డి బండగొర్ల జనార్ధన్ వంగూరి బిక్షం చిత్తలూరి వెంకన్న గద్దల సైదులు కండె అంజయ్య యాకూబ్ బెల్లి సైదులు మోహన్ రెడ్డి సంజీవ రెడ్డి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విద్యావేత్తలపై దాడులు దారుణం...

- హాలియాలో ట్రస్మా ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**హాలియా,ఆగస్టు20(ప్రజా జ్యోతి)**

రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన ప్రిన్సిపల్ రూపా రెడ్డి దారుణ హత్యను నిరసిస్తూ హాలియా పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా)ఆధ్వర్యంలో గురువారం నల్ల రిబ్బన్లు ధరించి భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో వీధుల్లోకి వచ్చి,రూపా రెడ్డి హత్యను తీవ్రంగా ఖండిస్తూ ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యా వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న విద్యావేత్తలపై దాడులు జరగడం దారుణమని, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మృతికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలు బంద్ కు పిలుపునిచ్చారు.ఆమె మృతికి సంతాపం తెలుపుతూ మౌనం పాటించారు.ఈ నిరసన కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల అనుముల మండల అధ్యక్షుడు తడకమల్ల శ్రీనివాస్,పాఠశాలల డైరెక్టర్ లు నిమ్మల లక్ష్మారెడ్డి,మందా నరేందర్ రెడ్డి,మనాది రవీందర్, నాగండ్ల భాస్కర్ రెడ్డి,కుకడాల ఆంజనేయులు,ఉపాధ్యాయులు గోపి నాయర్,ఎడవల్లి రాంబాబు, శ్రీధర్ రెడ్డి,కాకునూరి ప్రభు,ఆవుల చంద్రశేఖర్, విజయ్,సతీష్ పాఠశాలల డైరెక్టర్లు,ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొని నిరసనను తెలిపారు.



# పాలకవీడు మండల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించాం

## - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 1.43కోట్లతో పి హెచ్ సి ప్రారంభోత్సవం, -18కోట్లతో ఆర్ &బి రోడ్ విస్తరణ





**పాలకవీడు, ఆగష్టు 20(ప్రజా జ్యోతి ):**

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో పాలకవీడు మండల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సాగు, తాగునీటితో పాటు రహదారులు, విద్య, వైద్య రంగాల్లో మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు. పాలకవీడు మండల కేంద్రంలో రూ. 1.43 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం మంత్రి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పాలకవీడు ప్రజలపై తనకు ప్రత్యేక అభిమానం ఉందని, అందుకే మండలానికి అభివృద్ధి పనుల్లో ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రూ. 600 కోట్లతో చేపట్టిన జవహర్ జాన్‌పహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పూర్తయితే సుమారు 10 వేల ఎకరాల భూములకు సాగునీరు అందుతుందని మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టుతో వ్యవసాయ రంగానికి మరింత ఊతం లభిస్తుందని చెప్పారు.

### ఇళ్ల కేటాయింపులో పారదర్శకత

హుజూర్‌నగర్ నియోజకవర్గానికి రెండు విడతల్లో 5 వేల ఇళ్లుమంజూరయ్యాయని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ప్రతి బూత్‌కు 15 ఇళ్ల చొప్పున కేటాయించేలా




చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇళ్లు అవసరం లేని ప్రాంతాల్లోని కోటాను అవసరం ఉన్న ప్రాంతాలకు మళ్లిస్తామని స్పష్టం చేశారు.

### ఎనిమిది నెలల్లో రోడ్డు పూర్తి

గుడుగుంట్లపాలెంసింగారంఎల్లాపురం స్టేజీ వరకు 8 కిలోమీటర్ల రహదారి అభివృద్ధికి రూ. 18 కోట్లతో చేపట్టే పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. రెండు కిలోమీటర్లు సీసీ రోడ్డు, ఆరు కిలోమీటర్లు డాంబర్ డబుల్ రోడ్డుగా నిర్మించనున్నట్లు తెలిపారు. పనులను ఎనిమిది నెలల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎల్లాపురం అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, ఇప్పటికే రూ. 3.20 కోట్లతో సబ్‌స్టేషన్ పనులు ప్రారంభించామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో హుజూర్‌నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు, కోదాడ డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, డీఎంహెచ్ఓ పెండెం వెంకటరమణ, పంచాయతీరాజ్ ఈఈ వెంకటయ్య, ఆర్‌అండ్‌బీ ఈఈ సీతారామయ్య, పంచాయతీరాజ్ డీఈ వెంకటేశ్వర్లు, ఆర్‌అండ్‌బీ డీఈ రమేష్, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొనతం చిన్న వెంకటరెడ్డి, సర్పంచులు సుజాత, పెరుమాళ్ల సురేష్, తహసీల్దార్ వాజిద్ అలీ, ఎంపీడీఓ లక్ష్మి, పీహెచ్‌సీ డాక్టర్ నాగిని, మండల పార్టీ అధ్యక్షుడు ఎన్.వి.సుబ్బారావు, జిల్లా కార్యదర్శి మాలోత్ మోతిలాల్, బెల్లంకొండ నరసింహారావు, నాగిరెడ్డి, జితేందర్‌రెడ్డి, డెక్కన్ సిమెంట్ పరిశ్రమ సీఏజీఎం నాగమల్లేశ్వరరావు, శశిరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

# జెన్‌కో కార్మికుల దీక్షకు సీపీఐ మద్దతు

**చింతలపాలెం, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి) :**

జెన్‌కో కార్మికుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర సీపీఐ కార్యవర్గ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి అన్నారు. పులిచింతల జెన్‌కోలో ఆన్‌ఫర్ ఆర్టిజన్ కాంట్రాక్ట్ ఉద్యోగులు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ఎనిమిదో రోజుకు చేరింది. దీక్షా శిబిరాన్ని సందర్శించిన సీపీఐ నాయకులు ఉద్యోగులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర సీపీఐ కార్యవర్గ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి మాట్లాడుతూ 15 ఏళ్లుగా జెన్‌కోలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించే ప్రయత్నం చేయడం బాధాకరమన్నారు. ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన స్థానిక కుటుంబాలకు చెందిన ఉద్యోగులు కూడా ఉపాధి కోల్పోయే పరిస్థితి రావడం సరికాదన్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి సీపీఐ పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపారు. ప్రభుత్వం, జెన్‌కో అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రవి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జెన్‌కో కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలి

**చింతలపాలెం ఆగస్టు 20 (ప్రజా జ్యోతి) :**



పులిచింతల తెలంగాణ జెన్ కో ప్లాంట్‌లో పనిచేస్తున్న 12 మంది స్థానిక కార్మికులను పూర్తిస్థాయి ఆర్టిజన్ కార్మికులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష గురువారం ఎనిమిదో రోజుకు చేరుకుంది. దీక్షా శిబిరాన్ని సందర్శించిన బీఆర్ఎస్ నాయకులు కార్మికులకు సంపూర్ణ మద్దతు తెలిపారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి మాట్లాడుతూ ఏళ్ల తరబడి పనిచేస్తున్న కార్మికులకు ఆర్టిజన్ హోదా కల్పించకుండా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా పరిగణించడం అన్యాయమన్నారు. గతంలో హామీ ఇచ్చి దీక్ష విరమింపజేసిన అనంతరం 12 మంది కార్మికులను విధుల నుంచి తొలగించడం దారుణమన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జెన్‌కో యాజమాన్యం వెంటనే స్పందించి కార్మికుల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎనిమిది రోజులుగా దీక్ష చేస్తున్న కార్మికుల ఆరోగ్యం క్షీణిస్తోందని, వారికి ఏదైనా హాని జరిగితే ప్రభుత్వం, జెన్‌కో యాజమాన్యమే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పుల సైదిరెడ్డి, డాక్టర్ కేఎల్ఎన్ రెడ్డి, మొర్తాల వెంకట్ రెడ్డి, మధిర సత్యనారాయణ రెడ్డి, పోల్నేడి శ్రీనివాసరావు, కందుల రాంకోటి రెడ్డి, పెరుగు సుబ్బారావు, షేక్ మహబూబ్ అలీ, కందుకూరి కాటయ్య, గుజ్జుల రామిరెడ్డి, వీరమల్ల సుందరయ్య, కాంశెట్టి వెంకటేశ్వర్లు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ ఆశయాల బాటలో కాంగ్రెస్.. పోచంపల్లిలో ఘన నివాళి



**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):** స్వర్గీయ మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని భూదాన్ పోచంపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వంగూరి పాండు ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ సద్భావన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక నేతాజీ చౌరస్తా వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి, సీతాఫలాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. యువతకు ప్రాధాన్యత, సాంకేతిక రంగంలో అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొయ్యడ రజినీ శ్రీనివాస్ గౌడ్, బోడ సత్యనారాయణ, గునిగంటి రమేష్, కర్నాటి సుధారాణి, మక్తాల వెంకటేష్, వేముల ఆనంద్, గునిగంటి వెంకటేష్, రావిరాల బాలనరసింహ, ఎల్లస్వామి, జింకల యాదగిరి, కుక్క స్వామి, కర్నాటి బాలరాజు, కుడికాల రామనర్సింహ, సూరేపల్లి శ్రీను, పెండెం కైలాసం, గంజి రామదాసు, కుక్క దానయ్య, నల్ల నాగేష్, తాటి నర్సింహ, కుక్క కుమార్, ముప్పిడి శ్రీను, సామల సుధాకర్, రావుల అనిల్, సప్పిడి శేఖర్ రెడ్డి, మోడేపు అశోక్, ఎడ్ల లింగస్వామి, జింకల స్వరూప, గుర్రం హేమలత, ఆదిమూలం వెంకటేష్, చెరుకు స్వప్న,



కుక్క బాలస్వామి, పోనమోని కావ్య, కొంగరీ ప్రకాష్, బిట్ల గణేష్, జింకల జయసూర్య, రాజు మునుకుంట్ల, గుండు నవీన్, సిద్ధగోని మహేష్, వలందాసు ప్రవీణ్, ఇటమోనీ మహేష్, పెంట నవీన్, కుక్క అరుణ్, తంగెళ్ల మల్లేష్, చేరాల మహేంద్ర, మెరుగు కుమార్, గంగదేవి మహేష్, కుక్క వంశీ, కొమ్ము గణేష్, కుక్క శివతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రాజీవ్ గాంధీ అభిమానులు పాల్గొన్నారు.

## భూములు కోల్పోయిన ప్రతి కుటుంబానికి పరిహారం అందుతుంది...!

- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ' దున్నపోతుల గండి 'భూ నిర్వాసితులకు 2.30 కోట్ల చెక్కుల పంపిణీ





**మిర్యాలగూడ, ఆగస్టు 20,( ప్రజాజ్యోతి ):** ప్రజా ప్రయోజనం కోసం నిర్మించే ప్రాజెక్టులలో భూముల కోల్పోయిన ప్రతి రైతుకు పరిహారం అందుతుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక క్యాంపు కార్యాలయంలో అడవిదేవులపల్లి మండలంలో నిర్మిస్తున్న దున్నపోతుల గండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు పరిహారం చెక్కులను ఆర్డిఓ ఎస్ రమణారెడ్డి తో కలిసి లబ్ధిదారులకు అందించారు. ఈ నిర్మాణంలో 36.1150 ఎకరాల భూమిని సేకరించగా, 138 మంది నిర్వాసితులుగా గుర్తించడం జరిగిందన్నారు. వారికి పరిహారంగా 2కోట్ల,30 లక్షల,65 వేల రూపాయలను పరిహారంగా అందజేయడం జరుగుతుందని అధికారులు వెల్లడించారు. దానిలో భాగంగా శు క్రవారం ముందుగా 30 మంది భూ నిర్వాసితులకు మొత్తం రూ.కోటి విలువైన పరిహారం చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాల కోసం భూములు కోల్పోతున్న భూ నిర్వాసితుల ప్రయోజనాలను ప్రభుత్వం ప్రాధాన్యతగా పరిగణిస్తోందన్నారు.భూములు కోల్పోయిన ప్రతి కుటుంబానికి న్యాయమైన పరిహారం అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.దున్నపోతుల గండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తయితే ఆ ప్రాంతంలో సాగునీటి సౌకర్యాలు మరింత మెరుగుపడి, రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. వీల ఎకరాలు అదనంగా సాగులోకి వస్తాయన్నారు.ప్రాజెక్టు నిర్మాణంతో పాటు భూ నిర్వాసితుల సమస్యలను కూడా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.భూ నిర్వాసితులకు పరిహారం అందించే ప్రక్రియనుసమన్వయంతో ముందుకు తీసుకెళు న్న అధికారులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు.
అర్హులైన ప్రతి భూ నిర్వాసితుడికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం అందేలా చర్యలుకొనసాగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, భూ నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

# కరివిరాలలో ఘనంగా గంగమ్మ అమ్మవారి ప్రతిష్ఠా మహోత్సవం

- అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్.

**నడిగూడెం, ఆగస్టు 20, ప్రజా జ్యోతి:** మండలంలోని కరివిరాల గ్రామంలో శ్రీ పోతురాజు సహిత శ్రీ గంగమ్మ అమ్మవారి ప్రతిష్ఠా మహోత్సవాన్ని గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గ్రామాల్లో ఆధ్యాత్మికతతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించడంలో దేవాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.ప్రతిష్ఠా మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, నిర్వాహకులను ఆయన అభినందించారు.



# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**నూతనకల్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):** మాజీ ప్రధానమంత్రి, భారతరత్న,ఆధునిక భారత నిర్మాత,స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట మల్లారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ మహానేత చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూదేశంలో శాంతి,సౌభ్రాతృత్వం, మత సామరస్యం,ఐక్యతను పెంపొందించాలనే సందేశంతో జరుపుకునే సద్భావనా దినోత్సవం ప్రజలందరికీ ఒక గొప్ప స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.సమైక్యతే మన శక్తి సద్భావనే మన ప్రగతి అనే స్ఫూర్తితో రాజీవ్ గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని శాంతి, సౌభ్రాతృత్వం,సమానత్వంతో కూడిన బలమైన భారతదేశ నిర్మాణానికి మన వంతు కృషి చేద్దామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య,జిల్లా కాంగ్రెస్ నాయకులు దరిపెల్లి వీరన్న, ఉప్పుల పాపయ్య,చురకంటి చంద్రారెడ్డి,జహంగీర్,మండల నాయకులు ఇమ్మరెడ్డి మహేష్ రెడ్డి,పాల్వాయి నాగరాజు, ఇరుగు కిరణ్, జటంగి గణేష్ యాదవ్,గౌరుగంటి రామమోహనరావు,మడ్డి లింగయ్య, దేశపంగు మురళి, వేల్పుల ఉదవ్,వీరబోయిన బిగ్ బాస్,బండపల్లి చందు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొల్క సైదులు యాదవ్, యువజన కాంగ్రెస్ నాయకులు బొల్లెపల్లి సాయి కుమార్, బొల్లెద్దు నాగయ్య,దేశపంగు యల్లయ్య,బత్తిని వెంకటేష్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ' సర్ ' ప్రక్రియలో ముందున్న కీలక ఘట్టాన్ని సమర్ధవంతంగా పూర్తి చేయాలి...!

## - మొదటి దశ ని విజయవంతం చేయటంలో బిఎల్ఎ ల పాత్ర అద్భుతం...!!

## - బి ఎల్ ఏ లకు కృతజ్ఞత సభలో ప్రభుత్వ విఫ్ బల్మూరి వెంకట్

## - ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆధ్వర్యంలో ఘనంగా నియోజకవర్గస్థాయి అభినందన సభ






**మిర్యాలగూడ, ఆగస్టు 20,(ప్రజాజ్యోతి):**

కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన ఓటర్ జాబితా సవరణ ప్రక్రియ(సర్)లో మొదటి దశను విజయవంతం చేయటంలో బిఎల్ ఎ ల పాత్ర అద్భుతమని, కీలకమైన రెండవ దశలో కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ నిజమైన ఓటర్కు ఓటు హక్కు పోకుండా కాపాడాలన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, సర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ బల్మూరి వెంకట్. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని ఎస్వీ కన్వెన్షన్ హాల్లో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ' బి ఎల్ ఏ లకు కృతజ్ఞత సభ 'లో డిసిసి అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, సర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ కస్బ శ్రీనివాస్ రావులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమన్నారు. దేశంలో ఓటర్లను తగ్గించేందుకు బిజెపి ప్రభుత్వం ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకొని సర్ ప్రక్రియ ను తీసుకువచ్చిందన్నారు. అయినప్పటికీ తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సర్ ప్రక్రియ ను విజయవంతం చేసేందుకు ప్రతి బి ఎల్ ఎ,కార్యకర్త ల కృషి అభినందనీయమన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ నిరంతర పర్యవేక్షణలో 90 శాతం సర్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేశారని అన్నారు. అయినప్పటికీ 30 వేల ఓట్లు నమోదుకు నోచుకోక ప్రశ్నార్థకంగా మిగిలాయన్నారు. ఎన్నికల సంఘం రెండవ దశ సర్ పక్రియను మొదలపెట్టనుందని, ఓటర్లుగా నమోదు కాని వారికి తొలుత నోటీసులు అందజేస్తుందని, దానికి సరైన కారణాన్ని వివరిస్తూ తిరిగి ఓటర్ జాబితాలో నమోదు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ అంశాన్ని ఓటర్లకు అవగాహన చేసి, అర్హత గల ఓటర్లకు ఓటు హక్కు కోల్పోకుండా ప్రతి బిఎల్ఎ కృషి చేయాలన్నారు. కష్టపడ్డ ప్రతి బిఎల్ఎ, కార్యకర్తలకు పార్టీ లో గుర్తింపు ఉంటుందని, రానున్న రోజుల్లో వారికి పార్టీ నామినేటెడ్ పదవుల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. దీనితోపాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలన్నారు. అనంతరం నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున హాజరైన బిఎల్ఏలు, కాంగ్రెస్ శ్రేణులకు భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, నూకల వేణుగోపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కోడి రెక్క ఇంద్ర కుమార్, మోయిజ్, మండల పార్టీ అధ్యక్షులు గుండు నరేందర్ గౌడ్, నాగు నాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లస్కర్ల మండల కమిటీ ఎన్నిక అధ్యక్షునిగా చుండూరి లక్ష్మీనరసింహ....

**మోతె ఆగస్టు 20 ( ప్రజాజ్యోతి ):**

లస్కర్ యూనియన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వంశీకృష్ణ ఆధ్వర్యంలో గురువారం లస్కర్ల మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. లస్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షులు ధరావత్ వంశీ కృష్ణ మాట్లాడుతూ ... మండలంలోని ఇరిగేషన్ శాఖలో పని చేస్తున్న లస్కర్లు అందరు ఐక్యంగా ఉండి సమస్యలపై సంఘటితంగా కృషి చేయాలని వంశీ కృష్ణ తెలిపారు. మండల అధ్యక్షులుగా చుండిరి లక్ష్మి నర్సింహా, ఉపాధ్యక్షులుగా ఉప్పునూతల నరేష్, ప్రధాన కార్యదర్శిగా ఉపేందర్, కోశాధికారిగా శివ లను కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.



## బీజెపికి "బీటీంగా" ఎలక్షన్ కమిషన్

### - ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

**హాలియా,ఆగస్టు20(ప్రజా జ్యోతి)**



సర్ ప్రక్రియ పేరుతో భారత ఎలక్షన్ కమిషన్ భారతీయ జనతా పార్టీకి బి-టీమ్‌లా వ్యవహరిస్తోందని ప్రభుత్వ చీఫ్ విప్,ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.గురువారం హాలియా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సర్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు చెందిన బిఎల్ఏలు, బిఎల్ఓలు ఎంతో బాధ్యతతో కలసికట్టుగా పనిచేసి,ప్రతి ఓటరు ఇంటికీ వెళ్లి ఫారాలను అందజేశారని పేర్కొన్నారు. పూరించిన ఆయా వివరాలను సేకరించి ఎలక్షన్ కమిషన్‌కు కూడా అందజేశారని గుర్తుచేశారు.అన్ని ప్రక్రియలు పూర్తి చేసి అందజేసిన ఫారాల ఆధారంగా అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించేలా ఎలక్షన్ కమిషన్ బాధ్యతాయుతంగా చూడాలని డిమాండ్ చేశారు.ఒకవేళ ఓటర్ జాబితా నుంచి పేర్లను అక్రమంగా తొలగిస్తే,పౌరులు రేషన్ కార్డు,ఆధార్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లుఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలను కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఎలక్షన్ కమిషన్‌ను ముందు పెట్టి బిజెపి కుట్రపూరిత ప్రయత్నాలు చేస్తోందని మండిపడ్డారు. ప్రజలందరూ వెంటనే జాగ్రత్తపడి తమ ఓటర్ నమోదును పరిశీలించుకోవాలని,ఒకవేళ జాబితాలో ఓటు లేనట్లయితే కాంగ్రెస్ పార్టీ బిఎల్ఓని సంప్రదించి ఓటు హక్కును పునరుద్ధరించుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో నల్లగొండ జిల్లా డిసిసి అధ్యక్షుడు పున్నా కైలాష్ నేత, పార్లమెంటరీ సర్ కోఆర్డినేటర్ కప్ప శ్రీనివాసరావు,మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు రావుల శ్రీనివాస్ యాదవ్,విజయ్ గౌడ్,పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్,డిసిసి కార్యదర్శి పొదిల కృష్ణ,కౌన్సిలర్ చేరుపల్లి ముత్యాలు,బొంగరాల ఏసురాజు,దేపావత్ ప్రసాద్ నాయక్,కౌన్సిలర్ సలహాదారులు నకిరేకంటి సైదులు,చిట్టిప్రోలు కరుణాసాగర్,మజాహర్ మొహినుద్దీన్ ఎడవల్లి రంజిత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రజాజ్యోతి

శుక్రవారం 21 ఆగస్టు 2026

# ఛాతీ వ్యాధుల శస్త్రచికిత్సలో మినిమల్లీ ఇన్వాసివ్ థొరాసిక్ సర్జరీ

## - చిన్న కోతతోనే క్లిష్ట ఛాతీ శస్త్ర చికిత్సలు

## - సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ థొరాసిక్ సర్జన్

## - డాక్టర్ రోహన్ రెడ్డి.సి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 20(ప్రజాజ్యోతి):**

ఊపిరితిత్తులు,అన్నవాహిక,ఛాతీ మధ్య భాగం డయాఫ్రమ్,ఛాతీ గోడకు వచ్చే వ్యాధులను గుర్తించి చికిత్స చేయడానికి సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ అత్యాధునిక వైద్య విధానాలను ఉపయోగిస్తున్నట్లు సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ థొరాసిక్ సర్జన్ డాక్టర్ రోహన్ రెడ్డి.సి తెలిపారు.గురువారం జిల్లా కేంద్రంలోని ట్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ముఖ్యంగా మినిమల్లీ ఇన్వాసివ్, రోబోట్ సహాయంతో చేసే సర్జరీల ద్వారా మెరుగైన వైద్యం అందిస్తోందన్నారు.ఊపిరితిత్తుల క్యాన్సర్, అన్నవాహిక క్యాన్సర్, ఛాతీలో కణితులు వంటి వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెరుగుతుందన్నారు.వ్యాధిని త్వరగా గుర్తించడం వల్ల, పేషేంట్లకు మరింత సురక్షితమైన ఆపరేషన్లను ఆసుపత్రి అందిస్తుందని అన్నారు.దీని ద్వారా కచ్చితమైన చికిత్స లభించడమే కాకుండా, పేషేంట్లు త్వరగా కోలుకొని ఆరోగ్యంగా ఇంటికి వెళ్లగలుగుతున్నారని తెలిపారు.థొరాసిక్ సర్జరీ అంటే గుండెను మినహాయించి, ఛాతీలో వచ్చే ఇతర వ్యాధులకు చేసే ప్రత్యేకమైన ఆపరేషన్ అని, కొన్ని క్లిష్టమైన సమస్యలకు ఛాతీని పూర్తిగా తెరిచి చేసే ఓపెన్ సర్జరీ తప్పనిసరి అయినప్పటికీ, ఇప్పుడు ఆధునిక పద్ధతులు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు.కేవలం ఒక చిన్న రంధ్రం లేదా కోతతో ఆపరేషన్లు చేస్తున్నారని అన్నారు.పేషేంట్లకు సర్జరీ కోత ,నొప్పి చాలా తక్కువగా ఉంటాయన్నారు.ఆసుపత్రిలో ఎక్కువ రోజులు ఉండాల్సిన అవసరం కూడా ఉండదని,పేషేంట్లు చాలా త్వరగా తమ పనులు తాము చేసుకోగలుగుతారని తెలిపారు.డాక్టర్లు కూడా చుట్టుపక్కల ఉండే అవయవాలకు ఎలాంటి హాని కలగకుండా చాలా కచ్చితత్వంతో ఈ ఆపరేషన్ చేయగలుగుతారని అన్నారు.గత పదేళ్లలో ఛాతీ సర్జరీల్లో ఎన్నో మార్పులు వచ్చాయన్నారు. ఈరోజుల్లో చిన్న కోతతో లేదా రోబోట్ సహాయంతో ఆపరేషన్లు చేస్తున్నామన్నారు.వ్యాధిని ముందుగానే




గుర్తించడం, ఆధునిక సర్జరీ నైపుణ్యాలు, అన్ని విభాగాల వైద్యులు కలిసి క్యాన్సర్‌కు వైద్యం చేయడం వల్ల పేషేంట్లకు అత్యుత్తమ చికిత్స అందుతుందన్నారు.వారు త్వరగా కోలుకొని సాధారణ జీవితం గడపగలుగుతున్నారని తెలిపారు.ప్రతి పేషేంట్ కు వారి ఆరోగ్య పరిస్థితికి తగ్గట్టుగా, ఆధునిక టెక్నాలజీని ఉపయోగిస్తూనే, ప్రేమతో కూడిన వైద్యం అందించడమే తమ లక్ష్యమని వివరించారు.అధునాతన ఆపరేషన్ థియేటర్లు, హై-డెఫినిషన్ ఇమేజింగ్ సిస్టమ్స్, రోబోటిక్ సర్జికల్ ప్లాట్‌ఫారమ్‌లు మరియు థొరాసిక్ సర్జన్లు, పల్మోనాలజిస్టులు, ఆంకాలజిస్టులు, రేడియాలజిస్టులు, అనస్థీషియాలజిస్టులు, క్రిటికల్ కేర్ నిపుణులతో కూడిన మల్టీడిసిప్లినరీ బృందం మద్దతుతో, యశోద హాస్పిటల్స్ అనేక రకాల థొరాసిక్ సమస్యలకు సమగ్రమైన చికిత్సను అందిస్తోందన్నారు. ప్రారంభ దశలో ఉన్న ఊపిరితిత్తుల క్యాన్సర్లు, అన్నవాహిక వ్యాధుల నుండి ప్రాణాపాయం లేని ఛాతీ కణితులు మరియు సంక్లిష్టమైన ఛాతీ ఎమర్జెన్సీల వరకు, హాస్పిటల్ ఎవిడెన్స్-బేస్డ్, మినిమల్లీ ఇన్వాసివ్ సర్జికల్ సేవలను నిరంతరం విస్తరిస్తోందని తెలిపారు.పేషేంట్లు మెరుగైన భద్రత, సౌకర్యంతో మంచి ఫలితాలను సాధించడంలో సహాయపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో యశోదా ఆసుపత్రి స్టాఫ్ ఉమేష్ సీనియర్ మేనేజర్, రాంప్రకాష్, అసిస్టెంట్ మేనేజర్లు పాల్గొన్నారు.

# సర్పంచుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

## - జాయింట్ చెక్ పవర్ రద్దు చేయాలి.. నిధుల ఫ్రీజింగ్ ఎత్తివేయాలి

## - పంచాయతీరాజ్ కమిషనర్‌కు ఫోరం నేతల వినతి

**చౌటుప్పల్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)**



రాష్ట్రంలోని గ్రామపంచాయతీల్లో సర్పంచులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లో పంచాయతీరాజ్ కమిషనర్‌ను కలిసి ఫోరం రాష్ట్ర కార్యవర్గ ప్రతినిధుల బృందం వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు సౌదని భూమన్న యాదవ్ మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రజలకు నేరుగా జవాబుదారీగా ఉండే సర్పంచులకు స్పష్టమైన పరిపాలనాధికారాలు, నిధులు ఉండాలని, అప్పుడే పల్లెలు సమగ్రంగా అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు.అనంతరం ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జక్క రాఘవేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు భీమిడి ప్రదీప్ జీ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీల్లో ఉపసర్పంచుల జాయింట్ చెక్ పవర్ విధానం వల్ల పరిపాలనాపరంగా తీవ్రమైన అడ్డంకులు, ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. పంచాయతీల ప్రాపర్టీ ట్యాక్స్‌ను నేరుగా గ్రామ అవసరాలకే వినియోగించుకునేలా ప్రత్యేక ఖాతా సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే నిధుల ఫ్రీజింగ్‌ను తక్షణమే రద్దు చేసి, గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం సర్పంచులు సొంతంగా ఖర్చు చేసిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి నివేదిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఫోరం ప్రధాన కార్యదర్శి కరణం కీర్తి రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి పండిట్ రావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు టేకుల మంజులారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎస్ రద్దు చేయాలని పోస్టర్ల ఆవిష్కరణ

## - ఈనెల 23న హైదరాబాద్‌లో మహాధర్నా

**నడిగూడెం, ఆగస్టు 20, ప్రజాజ్యోతి:**

సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం నడిగూడెం మండల పరిషత్ కార్యాలయం ఎదుట సీపీఎస్ ఉద్యోగులు పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో జరిగే మహాధర్నాకు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్రీధర్, కృష్ణ, మహేష్, ఈశ్వర్, నాగరాజు, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, రజిత, తేజస్విని, సుజాతతో పాటు రెవెన్యూ, పంచాయతీరాజ్ తదితర శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.




# ఇన్ఫోసిస్ ద్వారా కంప్యూటర్ల వితరణ

**నాగారం ఆగస్టు 20 ప్రజా జ్యోతి.**

నాగారం మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల కు మూడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పసునూరుకు ఒకటి వర్ధమానుకోట ఎంపీపీఎస్ ప్రైమరీ స్కూల్కు ఒకటి ఫణిగిరి పాఠశాలలకు ఒకటి నాగారం ఎస్సై చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకొని ఇన్ఫోసిస్ కంపెనీ సౌజన్యం తో కంప్యూటర్ల వితరణ చేయించారు. ఈ సందర్భంగా ఎస్సై చిరంజీవి మాట్లాడుతూ డిజిటల్ యుగం లో కంప్యూటర్ లు విద్యార్థుల జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి తోడ్పడుతాయని అన్నారు.




కార్యక్రమంలో మండల విద్యాధికారి వాసం ప్రభాకర్ ఇన్ఫోసిస్ ప్రాజెక్ట్ మేనేజర్ రాపాక స్వాతి సిఎస్ఆర్ కోఆర్డినేటర్ నాగరాజు కే పి రావు కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ఎస్ఓ శిరీనా పసునూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై హరికిషన్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో పెద్దమ్మ తల్లి బోనాలు

## - అమ్మవారికి నైవేద్యాల సమర్పణ..





## పోటెత్తిన భక్తజనం

**చౌటుప్పల్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)**

చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గురువారం శ్రీ పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ వస్త్రధారణతో తలపై బోనాలు ధరించి, మంగళహారతులు, డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తరలివచ్చారు.పోతురాజుల విన్యాసాలు, డప్పు చప్పుళ్లు, యువకుల నృత్యాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం చెరువుకట్టపై కొలువుదీరిన పెద్దమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో బోనాలు, నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మ తల్లి దేవాలయం కమిటీ ఛైర్మెన్ జిల్లమోని రామకృష్ణ,గట్టు ప్రశాంత్,కానుగు జంగయ్య, గట్టు రామ చంద్రయ్య,గట్టు సుధాకర్, గట్టు మల్లేష్,జిల్లమోని శ్రీను, గట్టు మల్లేష్, కానుగు సత్తయ్య,గట్టు సత్యనారాయణ, కానుగు యాదయ్య, జిల్లమోని రవి, ముదిరాజ్ సంఘం కుల పెద్దలు,మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

---

# దేశానికి సాంకేతిక విప్లవాన్ని తీసుకువచ్చిన ఘనత రాజీవ్ గాంధీదే..

### - గ్రామాల అభివృద్ధికి అనేక సంస్కరణలు- రాజీవ్ గాంధీది త్యాగాల కుటుంబం

### - రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మన ఏకైక లక్ష్యం- రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి- నల్గొండ జిల్లా కేంద్రంలో ఘనంగా రాజీవ్ గాంధీ 82వ జయంతి పూలమాలలు వేసి నివాళులర్పించిన మంత్రి కోమటిరెడ్డి



**నల్లగొండ ఆగస్టు 20, (ప్రజా జ్యోతి ):**



దేశ అభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ అని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.భారత మాజీ ప్రధాని దివంగత నేత రాజీవ్ గాంధీ 82వ జయంతి సందర్భంగా గురువారం నల్గొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్ లో రాజీవ్ గాంధీ విగ్రహానికి మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు, పలువురు పార్టీ నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాజీవ్ గాంధీ నవభారత నిర్మాత, యువ సాధికారతకు స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. దేశంలో ఐటీ రంగానికి ఆనాడే పునాదులు వేసి సాంకేతిక విప్లవానికి నాంది పలికాడని అన్నారు. గ్రామాల అభివృద్ధి,పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశాడని పేర్కొన్నారు.దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని విశ్వసించిన రాజీవ్ గాంధీ యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించాడని తెలిపారు. దేశానికి ఆయన చేసిన సేవలు స్ఫూర్తిదాయకం, చిరస్మరణీయమని అన్నారు.దేశం కోసం రాజీవ్ గాంధీ ప్రాణాలర్పించారని, ఆయనది త్యాగాల కుటుంబమని పేర్కొన్నారు.రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే కాంగ్రెస్ పార్టీ ఏకైక లక్ష్యమని, ఆ దిశగా పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు.దేశ ఐక్యతకోసం రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారత్ జూడో యాత్ర నిర్వహించారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని, అన్ని మతాలను, కులాలను గౌరవిస్తుందని పేర్కొన్నారు.ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కులాలు,మతాల పేరుతో ఓట్లు అడుగుతూ మతోన్మాదిగా వ్యవహరిస్తుందని విమర్శించారు.సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిన దేవత అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ ముందుకు పోతుందన్నారు. నగర మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..చిన్న వయసులోనే దేశానికి నాయకత్వం వహించి దేశ అభివృద్ధి కోసం ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన రాజీవ్ గాంధీ సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఆయన ఆశయ సాధనం కోసం మనమంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, మాజీ జెడ్పిటిసిలు గుమ్ముల మోహన్ రెడ్డి,వంగూరి లక్ష్మయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ ఏదుళ్ళ శ్రీధర్ రెడ్డి, కార్పొరేటర్లు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసాని వేణుగోపాల్ రెడ్డి, బొజ్జ శంకర్ ,అల్లి సుభాష్ యాదవ్, మామిడి కార్తీక్, ఇటికాల శ్రీనివాస్, రేగట్టే లింగస్వామి గౌడ్, గుండెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి,కత్తుల కోటి, పాదం అనిల్, సంకు ధనలక్ష్మి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, కె.వి.ఆర్ సతీష్, వంగాల అనిల్ రెడ్డి,కంచర్ల ఆనంద్ రెడ్డి, ముజ్జు, సిద్ధార్థతో పాటు పలువురు మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రూపారెడ్డి హత్యపై ప్రైవేట్ పాఠశాలల ఆగ్రహం

## – పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరి.. 15 ఏళ్లలోపు పిల్లలకు సెల్‌ఫోన్ వద్దు

## – నాగార్జున స్కూల్‌లో ట్రాస్మా ఆధ్వర్యంలో ఘన సంతాప సభ.. చౌరస్తా వరకు భారీ నిరసన ర్యాలీ

**కొండమల్లేపల్లి, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):**

కొండమల్లేపల్లిలో ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ రూపారెడ్డిని దారుణంగా హతమార్చిన ఘటన సమాజాన్ని, విద్యా వ్యవస్థను తీవ్రంగా కలచివేసింది. ఈ అమానుష ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, రూపారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (ట్రాస్మా) ఆధ్వర్యంలో గురువారం కొండమల్లేపల్లిలోని నాగార్జున స్కూల్‌లో ఘనంగా సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి, దేవరకొండ ప్రాంతాలకు చెందిన ప్రైవేట్ పాఠశాలల






యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో పాల్గొని రూపారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం హత్యను తీవ్రంగా ఖండిస్తూ, నిందితులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ట్రాస్మా నాయకులు మాట్లాడుతూ ప్రతి పిల్లవాడిపై తల్లిదండ్రుల పర్యవేక్షణ అత్యంత అవసరమని అన్నారు. పిల్లలు ఎటు వెళ్తున్నారు, ఎవరితో తిరుగుతున్నారు, వారి ప్రవర్తనలో ఎలాంటి మార్పులు వస్తున్నాయనే విషయాలను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. పిల్లలను కేవలం చదువుకు మాత్రమే పరిమితం చేయకుండా, వారి మానసిక స్థితి, స్నేహ సంబంధాలు, రోజువారీ కార్యకలాపాలపై కూడా తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు.

**15 ఏళ్లలోపు పిల్లలకు సెల్‌ఫోన్ ఇవ్వొద్దు**

నేటి సమాజంలో సెల్‌ఫోన్ వినియోగం పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతోందని ట్రాస్మా నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. 15 సంవత్సరాలు దాటిన పిల్లలకు మాత్రమే అవసరాన్ని బట్టి సెల్‌ఫోన్ వినియోగానికి అవకాశం కల్పించాలని, 15 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తిగత సెల్‌ఫోన్ ఇవ్వకూడదని సూచించారు. చిన్న వయస్సులోనే సెల్‌ఫోన్‌కు బానిసలవుతున్న పిల్లలు దారి తప్పే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే ఉపాధ్యాయులు విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టే క్రమంలో ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. విద్యార్థులను సక్రమమైన మార్గంలో నడిపించే ఉపాధ్యాయులకు తగిన రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి దారుణ ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా సమాజం, తల్లిదండ్రులు, ప్రభుత్వం, విద్యాసంస్థలు సమష్టిగా బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. సంతాప సభ అనంతరం నాగార్జున స్కూల్ నుంచి కొండమల్లేపల్లి చౌరస్తా వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. చౌరస్తాలో నల్లజెండాను ధరించి రూపారెడ్డి హత్యపై తమ నిరసనను వ్యక్తం చేశారు. “రూపారెడ్డి అమర్ రహే” అంటూ ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యాలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ట్రాస్మా అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కోడి శ్రీనివాస్, కొండమల్లేపల్లి మండల గౌరవ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు కట్ట వెంకట్ రెడ్డి, ట్రాస్మా నాయకులు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పని తీరు బాగుంది

## - వ్యవసాయ మార్కెట్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన

## - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 20(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పనితీరు అద్భుతంగా ఉందని ,మార్కెట్ కమిటి ఛైర్మన్ కొప్పుల వేణారెడ్డి యాక్టివ్ గా పని చేస్తున్నారని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ లో రూ.3.86 కోట్లతో చేపట్టనున్న గాల్ వ్యాల్యూమ్ షెడ్డు, రూఫ్ టాప్ సోలార్ పీవీ పవర్ ప్లాంట్, క్యాటిల్ ర్యాంప్స్, ఇతర అభివృద్ధి పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ నందు రైతులకు ఉచితంగా అల్పాహారం,రూ.5లకే మధ్యాహ్న భోజన వసతి కల్పించడం అభినందనీయం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం అమలు చేయాలని మార్కెటింగ్ శాఖ మంత్రికి చెప్తానని అన్నారు. మార్కెట్ లో పనిచేసే కార్మికులకు,సిబ్బందికి ఏకరూప దుస్తులు అందజేయడం,కూల్ వాటర్ సౌకర్యాం కల్పించడం పట్ల అభినందనలు తెలిపారు. సూర్యాపేట మార్కెట్ కమిటీ పని తీరు బాగుందని,తాను



మరలా ఒకసారి వచ్చి మార్కెట్ ను  పరిశీలిస్తానని అన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో అభివృద్ధి కోసం 95 లక్షల రూపాయలు అందజేస్తామని,అలాగే మామిడి మార్కెట్ కు 10 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్, ఎస్పి నరసింహ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొప్పుల వేణారెడ్డి, సెక్రటరీ ఫసియుద్దిన్, సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఉద్యోగులు, సిబ్బంది,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లింగాలలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల ఎన్నిక

**పెన్ పహాడ్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):**

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండలంలోని లింగాల గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నూతన గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు.ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొండేటి గోపి మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మండల ఇన్చార్జి కొండపల్లి ఆంజనేయులు మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ ముప్పై ఏళ్ల పోరాటాల ఫలితంగానే ఎస్సీ వర్గీకరణతో పాటు ఆరోగ్యశ్రీ, చిన్నపిల్లల గుండె ఆపరేషన్లు, రేషన్ బియ్యం, వృద్ధులు, వికలాంగుల పింఛన్ల పెంపు సాధ్యమైందన్నారు. కుల, వర్గ,లింగ వివక్షతలపై ప్రతి ఒక్కరూ పోరాడాలని పిలుపునిచ్చారు.అనంతరం నూతన కమిటీలను ప్రకటించారు. ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడిగా కొండమీది శివ మాదిగ, అధికార ప్రతినిధిగా రణపంగా వరుణ్ తేజ్, ఉపాధ్యక్షుడిగా రణఫంగ గోపి,ప్రధాన కార్యదర్శిగా ఇంజమురి నవీన్ ఎన్నికయ్యారు.అలాగే ఎంఎస్పి గ్రామ అధ్యక్షుడిగా రణపంగా నవీన్, అధికార ప్రతినిధిగా రణపంగా జానయ్య, ఉపాధ్యక్షుడిగా చింత ముత్తయ్య, ప్రధాన కార్యదర్శులుగా రణపంగ రవి, ఇంజమూరి నాగరాజులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రణపంగ లచ్చయ్య, వార్డు మెంబర్ చింత ముత్తయ్య, రవికుమార్, బుజ్జి, రాములు, వెంకన్న, శ్రీనివాస్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# నల్ల బ్యాడ్జీలతో ప్రిన్సిపల్ రూప రెడ్డికి ఘన నివాళి

**మోతె ఆగస్టు20( ప్రజా జ్యోతి) :**

మోతె మండల పరిధిలోని మామిళ్లగూడెం లోశ్రీ వెంకటేశ్వర విద్యా నిలయంలో నల్ల బ్యాడ్జీలతో నల్లగొండ పాఠశాల లో విద్యను బోదించే ఉపాధ్యాయురాలు ఇద్దరు బాలుర చేతిలో హత్య గావించబడిన ప్రిన్సిపల్ రూపా రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాల్లు మౌనం పాటించారు . అనంతరం శ్రీ వెంకటేశ్వర విద్యా నిలయం ఫౌండర్ చైర్మన్ జానీ మియా మాట్లాడుతూ..చదువు చెప్పి ప్రయోజకులను చేసే ఉపాధ్యాయురాలిని డబ్బుల కోసం దారుణంగా హత్య చేసిన ఈ ఘటన ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తీవ్ర దిగ్భ్రాంతిని, తీవ్ర కలకలాన్ని రేపింది. బడిలో గురువులే కాదు ఇంటి వద్ద తల్లిదండ్రులు కూడా పిల్లలకు క్రమశిక్షణ భయము భక్తితో వారిని పెంచాలని సమాజం పట్ల పెద్దలపట్ల మర్యాదను నేర్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ అబ్దుల్ ఆజాద్, సయ్యద్ మియా , పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు మహమ్మద్ సఫియా ,జీ సైదులు, దోసపాటి రాములు,పిడమర్తి లింగయ్య,వేముల రమేష్ , షేక్ చాంద్ పాషా, ఉపాధ్యాయురాలు ఆరే సరిత. గజ్జి సునీత తదితరులు పాల్గొన్నారు.



# ద్రవ సేంద్రియ ఎరువుతో భూసారం పెంపు

## - సాయిల్ సైన్స్ డా.వి. గిరిజావేణి

**గడ్డిపల్లి,ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):**

ద్రవ పులియబెట్టిన సేంద్రియ ఎరువు (ఎల్ఎఫ్ఓఎం) వినియోగంతో భూసారాన్ని మెరుగుపరచడంతో పాటు రసాయన ఎరువుల వినియోగాన్ని 1020 శాతం వరకు తగ్గించుకునే అవకాశం ఉందని ఐసిఎఆర్సిఆర్ ఐడి ఎ హైదరాబాద్ సీనియర్ సైంటిస్ట్ (సాయిల్ సైన్స్) డా.వి. గిరిజావేణి తెలిపారు. గురువారం కేవీకే గడ్డిపల్లి, ఐసిఎఆర్సిఆర్ఐడి సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు(ఎల్ఎఫ్ఓఎం) తయారీ,వినియోగం, ప్రయోజనాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డా. గిరిజావేణి మాట్లాడుతూ.. ఒక హెక్టారుకు సుమారు 100 లీటర్ల ఎల్ఎఫ్ఓఎం ను విత్తనాలు విత్తడానికి 10 రోజుల ముందు దుక్కిలో వినియోగిస్తే,పరిస్థితులను బట్టి రసాయన ఎరువుల వినియోగాన్ని 1020 శాతం వరకు తగ్గించుకోవచ్చని వివరించారు.పశువుల ఎరువు, వ్యవసాయ వ్యర్థాలతో రైతులు తమ పొలాల్లోనే ఎల్ఎఫ్ఓఎం తయారు చేసుకోవచ్చని తెలిపారు.స్థానికంగా లభించే సేంద్రియ వనరులను వినియోగించడం ద్వారా సాగు ఖర్చులు తగ్గడంతో పాటు నేలలో సేంద్రియ పదార్థం పెరిగి భూసారం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. రసాయన ఎరువులపై ఆధారపడటాన్ని క్రమంగా తగ్గిస్తూ



సేంద్రియ వనరుల వినియోగాన్ని పెంచడం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఆమె సూచించారు.సీనియర్ సైంటిస్ట్ (అగ్రానమీ) డా.సుమంత్ కుండు మాట్లాడుతూ ఎల్ఎఫ్ఓఎం తయారీ సరైన వినియోగం, పంటల దిగుబడి, నేల ఆరోగ్యం, సేంద్రియ పోషకాల సమర్థవంత మైన నిర్వహణపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం కేవీకే గడ్డిపల్లి క్షేత్రంలో ఎల్ఎఫ్ఓఎం తో సాగు చేస్తున్న మొక్కజొన్న పంటను శాస్త్రవేత్తలు, రైతులతో కలిసి పరిశీలించారు.కేవీకే గడ్డిపల్లి సీనియర్ సైంటిస్ట్, హెడ్ (ఇన్చార్జ్) డి.నరేశ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ఎ.కిరణ్,డి.ఆదర్శ్, పి. అక్షిత సాయి, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చేయూత ఫింఛన్లపై వార్డు అధికారులతో సమీక్ష సమావేశం

## - అర్హులైన ఏ ఒక్కరి పెన్షన్ కూడా రద్దు కాకూడదు పూర్తి బాధ్యత వార్డు ఆఫీసర్లదే

## దరఖాస్తు ఫారాలను క్షుణ్ణంగా పరిశీలించాలిపొరపాట్లు జరిగితే చర్యలు తప్పవు

## - కమిషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డి

**భువనగిరి ఆగస్ట్ 20(ప్రజాజ్యోతి)**




భువనగిరి పురపాలక సంఘం కార్యాలయంలో చేయూత ఫింఛన్ల అమలుపై వార్డు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చడం జరిగింది.ఇట్టి సమావేశంలో కమిషనర్ వార్డు అదికారులకు దిశ నిర్దేశం చేశారు.ఒక్క అర్హుడు కూడా మిగిలిపోకుండా, ప్రతి దరఖాస్తు దారుని కవర్ చేసేలా వార్డు వారీగా డ్రైవ్ నిర్వహించాలి, కొత్త దరఖాస్తుల స్వీకరించాలి, అర్హత ఉన్న వారందరికీ చేయూత ఫించన్ మంజూరు నిమిత్తం ప్రక్రియ పూర్తి చేయాలి,ఇప్పటికే ఉన్న లబ్ధిదారుల జాబితాను మరోసారి క్షేత్రస్థాయిలో పూర్తి పారదర్శకతతో వెరిఫై చేయాలి, ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలి.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ,చేయూత ఫించన్ లో ఒక్క అర్హుడు కూడా మిగిలిపోకూడదని,ఈ బాధ్యత పూర్తిగా వార్డు అధికారులదే నని స్పష్టం చేశారు..

# పి హెచ్ సిని డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ

**గరిడేపల్లి,ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):**



గరిడేపల్లి మండలంలోని కల్మల్ చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పెండెం వెంకటరమణ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు,సిబ్బంది హాజరు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు.పలు రికార్డులను పరిశీలించి వాటి నిర్వహణ తీరును తనిఖీ చేశారు.ప్రస్తుతం వానాకాలం సీజన్ కొనసాగుతున్న నేపథ్యంలో మలేరియా, డెంగ్యూ తదితర సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వైద్య సిబ్బందికి సూచించారు.దోమల వ్యాప్తి నివారణపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రపంచ దోమల దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామాల్లో నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి,గ్రామపంచాయతీ సిబ్బందితో సమన్వయం చేసుకొని వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం,ఇళ్ల చుట్టూ మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవడం ద్వారా దోమల వృద్ధిని అరికట్టవచ్చని తెలిపారు.జ్వరం,తీవ్రమైన తలనొప్పి,ఒళ్లు నొప్పులు,చలి వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించా లని ప్రజలకు సూచించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణలో వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు.ఈ తనిఖీలో డాక్టర్ అఖిల్ కిషోర్,హెచ్ఈఓ సురేంద్ర, పీహెచ్ఎన్ జయమ్మ,నర్సింగ్ ఆఫీసర్లు జానకి,కళ్యాణి, ఏఎన్ఎంలు సుజాత, రాంబాయి,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యంతో పేదలకు భరోసా

- అర్హులైన ప్రతి కుటుంబానికి 15 రోజుల్లో కొత్త రేషన్ కార్డులు
- గత ప్రభుత్వంలో దొడ్డు బియ్యం,బీర్ల కంపెనీలకే
- ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం
- రాష్ట్ర ఆహార,పౌరసరఫరాలు,నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 20(ప్రజాజ్యోతి)**

:కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని రాష్ట్ర ఆహార,పౌరసరఫరాలు,నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.గురువారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అర్హులైన పేదలకు కొత్త రేషన్ కార్డులు అందించకుండా కాలయాపన చేశారని విమర్శించారు.తాను మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పౌరసరఫరాల శాఖను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేసిన దొడ్డు బియ్యాన్ని చాలామంది వినియోగించలేకపోయేవారని మంత్రి అన్నారు.కొందరు ఆ బియ్యాన్ని తక్కువ ధరకు విక్రయించగా,మరికొంత బియ్యం రీసైక్లింగ్ ద్వారా బీర్ల కంపెనీలు,కోళ్ల ఫారాలకు తరలిపోయేదని ఆరోపించారు.ఈ పరిస్థితిని మార్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులందరికీ ఉచితంగా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేసే నిర్ణయం తీసుకుందని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3.42 కోట్ల మంది పేదలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని వివరించారు.







### 16 లక్షల కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు

అర్హులైన ప్రజలను రేషన్ వ్యవస్థలోకి తీసుకురావడంపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే 16 లక్షల కొత్త కుటుంబాలను రేషన్ పరిధిలోకి తీసుకువచ్చామని చెప్పారు.ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 1.06 కోట్ల కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ఆహార భద్రత కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.సూర్యాపేట జిల్లాలో అర్హులైన ప్రతి కుటుంబానికీ రాబోయే 15 రోజుల్లో కొత్త రేషన్ కార్డుల పంపిణీ పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

### రైతులకు రూ.90 వేల కోట్లు

రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు.రెండున్నరేళ్ల పాలనా కాలంలో రైతుల నుంచి రికార్డు స్థాయిలో వరి ధాన్యం కొనుగోలు చేశామని చెప్పారు.ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా సుమారు రూ.90 వేల కోట్లు జమ చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.1999 నుంచి ఒకే ప్రాంతం,ఒకే పార్టీ నుంచి తనను వరుసగా ఆరు సార్లు ఎమ్మెల్యేగా,ఒకసారి ఎంపీగా గెలిపించి ఆదరిస్తున్న సూర్యాపేట జిల్లా ప్రజలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.తనతో పాటు తన సతీమణి,కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఎల్లప్పుడూ జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటారని చెప్పారు.ఉచిత బస్సు ప్రయాణం,ఉచిత విద్యుత్,ఇందిరమ్మ ఇళ్లు,ఉచిత సన్న బియ్యం వంటి సంక్షేమ కార్యక్రమాలతో పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

### కారుణ్య నియామక పత్రాల అందజేత

కార్యక్రమంలో సర్వీస్‌లో మృతి చెందిన ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు కారుణ్య నియామక పత్రాలను మంత్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కె. నరసింహ, పేరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, డీఆర్వో ప్రేమ్‌రాజ్, డీసీఓ మోహన్‌బాబు, గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్

- 2 కిలోల గంజాయి, సెల్‌ఫోన్, బైక్ స్వాధీనం

**నేరేడుచర్ల,ఆగస్టు 20(ప్రజా జ్యోతి):**

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని నేరేడుచెర్ల పోలీసులు అరెస్టు చేశారు.దాచారం గ్రామ శివారులోని ఎన్ఎస్పీ కాలువ వద్ద బుధవారం సాయంత్రం నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ వేణుగోపాల్ రెడ్డి సిబ్బందితో కలిసి దాడి చేసి నిందితులను పట్టుకున్నారు. ఎస్ఐ వివరాల ప్రకారం.. నేరేడుచెర్ల పట్టణానికి చెందిన ఇంజమూరి రోహిత్ అలియాస్ దినేష్,పెంచికల్ దిన్నెకు చెందిన కందుల శ్రీరాంలు గంజాయి కొనుగోలు చేసి విక్రయిస్తున్నట్లు గుర్తించారు.రోహిత్ ఖమ్మం శివారులో సురేష్ అనే వ్యక్తి వద్ద రెండు కిలోల గంజాయిని రూ.20 వేలతో కొనుగోలు చేసి, శ్రీరాంకు విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు.వారి వద్ద నుంచి 2 కిలోల గంజాయి, ఒక సెల్‌ఫోన్,మోటార్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. గతంలో రోహిత్ మరో ఆరుగురికి గంజాయి విక్రయించినట్లు పోలీసులు తెలిపారు.వారిలో నలుగురిని పట్టుకుని పరీక్షించ గా గంజాయి సేవించినట్లు నిర్ధార ణ కావడంతో డీ-అడిక్షన్ సెంటర్ కు పంపినట్లు వెల్లడించారు.ఈ కేసులో పరారీలో ఉన్న మరో నలుగురు నిందితులను త్వరలో పట్టుకుని రిమాండ్‌కు తరలిస్తామని ఎస్ఐ తెలిపారు.

# పంట మార్పిడితోనే రైతుకు రక్షణ

- తహసిల్దార్ స్రవంతి

**గరిడేపల్లి,ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):**

మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంటల సాగులో మార్పులు చేసుకోవాలని తహసిల్దార్ స్రవంతి సూచించారు. గురువారం,గరిడే పల్లి పరెడ్డిగూడెంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పంట మార్పిడి అవగాహన కార్యక్రమంలో ఏఈఓ శిరీషతో కలిసి ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో బీర, దోస,తదితర పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు.రానున్న సెప్టెంబర్ నుంచి నవంబర్ వరకు అధిక ఉష్ణోగ్రతలు,నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున ముందస్తు అంచనాతో పంటలను ఎంచుకోవాలన్నారు. ఒకే పంటపై ఆధారపడకుండా పంట మార్పిడి చేపడితే నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు.ఏఈఓ శిరీష మాట్లాడుతూ తక్కువ నీటితో సాగు చేసే ఉద్యాన పంటలు, కూరగాయలు,పెసలు,మినుము లు,జొన్నలు వంటి ప్రత్యామ్నా య పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. శాస్త్రీయ పద్ధతులు పాటిస్తే లాభదాయక మైన దిగుబడులు సాధించవ చ్చన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేతేపల్లి నరసయ్య, ఉపసర్పంచ్ మేకల మల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి రేణుక, ఫీల్డ్ అసిస్టెంట్ బొబ్బ వెంకట రెడ్డి,రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి
శుక్రవారం 21 ఆగస్టు 2026

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు మరువలేం

ప్రజా జ్యోతి ఆగస్టు 20

హైదరాబాద్ గాంధీభవన్లో జరిగిన దివంగత ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఇందిరాశోభన్ తో కలిసి నివాళులు అర్పించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాపోలు రాజశేఖర్. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేశంకోసం అహర్నిశలు కృషిచేస్తూ టెక్నాలజీ రంగంలో విశేష ప్రగతి సాధించిన చరిత్ర రాజీవ్ గాంధీకే దక్కుతుందని ఆ మహనీయుడి త్యాగనిరతి భారతజాతి మరువదని వ్యాఖ్యానించారు.



# పేదల ఇంటి కలకు భరోసా

## - పొనుగోడుకు 100 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

గరిడేపల్లి,ఆగస్టు 20(ప్రజా జ్యోతి):

మండలంలోని పొనుగోడు గ్రామా నికి 100 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సంద ర్భంగా మాజీ ఎంపీపీ కటకం ఆశా రమేష్,సర్పంచ్ కటకం వేణు ఆధ్వర్యం లో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందేలా కృషి చేస్తామని సర్పంచ్ కటకం వేణు,గ్రామ పార్టీ అధ్యక్షుడు నేలపట్ల వెంకటేశ్వర్లు తెలిపారు.అనంతరం రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి

రామన్నపేట, ఆగస్టు 20: ప్రజా జ్యోతి

భారతరత్న, భారత మాజీ ప్రధానమంత్రి, దివంగత నేత రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పున్న జగన్ మోహన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వలిగొండ రామన్నపేట మార్కెట్ వైస్ చైర్మన్ సింగిరెడ్డి మల్లారెడ్డి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.

వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలను కొనియాడారు. 18 సంవత్సరాలు నిండిన యువతకు ఓటు హక్కు కల్పించడం ద్వారా యువత రాజకీయ భాగస్వామ్యాన్ని పెంచిన చారిత్రాత్మక నిర్ణయం రాజీవ్ గాంధీ దే అని అన్నారు.

దేశాన్ని ఆధునిక సాంకేతికత వైపు తీసుకెళ్లి, ఐటీ విప్లవానికి పునాదులు వేసిన దూరదృష్టి గల నాయకుడిగా రాజీవ్ గాంధీ అని అభివర్ణించారు. అన్ని రంగాల్లో అభివృద్ధి కోసం ఆయన తీసుకువచ్చిన సంస్కరణలు నేటికీ ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

ప్రస్తుత కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశాన్ని అప్పుల భారంలోకి నెడుతోందని, పేపర్ లీకేజీలు, నిరుద్యోగం, మత విద్వేషాలను పెంచుతోందని ఎమ్మెల్యే విమర్శించారు.

యువత, పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడుతున్న నాయకుడు రాహుల్ గాంధీ అని, ఆయన ప్రధానమంత్రి అయితే ప్రజా సంక్షేమం, అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని ఆకాంక్షించారు.

రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా 18 సంవత్సరాలు నిండిన యువతి యువకుల ఓటరు నమోదును కార్యక్రమంను ఈ సందర్బంగా ప్రారంభించారు

ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కందిమల్ల గోపాల్ రెడ్డి, రామన్నపేట ఉపసర్పంచ్ మోటే రమేష్, వనం చంద్రశేఖర్ ,సాల్వేర్ అశోక్, బొడ్డు సాలయ్య , గుత్తా నర్సిరెడ్డి , మొహమ్మద్ నాసర్ బండ అంజిరెడ్డి, జిల్లా వెంకటేశం, పిట్ట వెంకటరెడ్డి, మహమ్మద్ అక్రమ్, కోట సుధాకర్, బత్తుల నవీన్ ,ఆముద లక్ష్మణ్ ,పున్న అమరేందర్, ఏ పరమేశ ,కొమ్ము రామస్వామి, గొరిగే శేఖర్ , బండ లింగస్వామి ,మోటే మహేష్, కేశవదాస్ వెంకటేష్, బొడ్డు శంకరయ్య, ఎండి మన్సూర్ అలీ, ఎండి అజార్ హరిబాబు, కొండ శేఖర్ గౌడ్, మహమ్మద్ రిజ్వాన్ , మిర్జా ఈనాయకుల బేగ్,






చిర్రబోయిన నవీన్, గంగాపురం శంకర్, సహదేవ , కక్కిరేణి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి

## - ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

హాలియా,ఆగస్టు20(ప్రజా జ్యోతి)

భారతరత్న,మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ చిత్రపటానికి ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, నల్లగొండ డిసిసి అధ్యక్షుడు పున్నా కైలాష్ నేత పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చీఫ్ విప్ ఎమ్మెల్సీ వెంకట్ మాట్లాడుతూ ఆధునిక భారత నిర్మాణం,దేశ అభివృద్ధిలోనూ రాజీవ్ గాంధీ పాత్ర



వర్ణనాతీతమని కొనియాడారు. సాంకేతిక రంగాన్ని భారతదేశానికి పరిచయం చేసి, సమాచార విప్లవానికి నాంది పలకడం,యువతకు అనేక అవకాశాలు కల్పించిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు.పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారా అధికార వికేంద్రీకరణ చేపట్టి,గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికై ఆయన ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు.రాజీవ్ గాంధీ చూపిన బాటలో నడుస్తూ, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్,పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, ఎస్ టి సెల్ అధ్యక్షుడు పాండు నాయక్,డిసిసి కార్యదర్శి పొదిల కృష్ణ కౌన్సిలర్ సలహాదారులు నకిరేకంటి సైదులు,చిట్టిప్రోలు కరుణాసాగర్,మజాహర్ మొహినుద్దీన్,ఎడవల్లి రంజిత్, కౌన్సిలర్ బొంగరాల యేసు రాజు,కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రషీద్ హాలియా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.